17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 20 ఆగస్టు 2024 పేజీలు 8

## రూరల్ డీసీపీగా మహేశ్వర రాజు



విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : కె.ఎం.మహేశ్వర రాజు ఎస్ఈబీలో కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల నేపథ్యంలో ఎన్.టీ.ఆర్.జిల్లాకు రూరల్ డీసీపీగా బదిలీ అయినారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయం లోని తన కార్యాలయంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ (రూరల్,)గా బాధ్యతలను స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు.

# రూ.160 కోట్లతో ఎన్ఆర్జీఈఎస్ పనులు

## మచిలీపట్నంలో రూ.33 కోట్లతో ప్రతిపాదనలు

- గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యం
- రూ.220 కోట్లతో బందరు మండలంలో ఇంటింటికి కుళాయిలు
- అమృత్ ఫేజ్-2 కింద మ్యాచింగ్ ఫండ్స్ విడుదలకు కృషి
- శ్రావణ మాసం లోపే టిడ్కో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న ఎన్ఆర్‌జీఈఎస్ పనులను పురోగతిలోకి తీసుకువచ్చేందుకు రూ. 160కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నంలో ఎన్ఆర్‌జిఈఎస్ కింద పలు రకాల పనులు చేపట్టేందుకు రూ. 33 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, స్మశాన వాటికలను అభివృద్ధిపర్చనున్నట్టు తెలిపారు. 2

## సలహాలు అందించండి

నూతన పారిశ్రామిక విధానం 2024-29 ప్రకటించనున్న రాష్ట్ర ప్రభుత్వం

జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మెరుగైన పారిశ్రామిక విధానం ప్రభుత్వం అమలు చేయుటకు పారిశ్రామికవేత్తలు తమ సూచనలు సలహాలు అందించాలని మిగతా 2లో...



## దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి

వివరాలు 2లో

- దస్త్రాలు ధగ్ధం, మాయం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు...
- ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించండి...
- గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోండి..
- జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



## ఆధునికతకు అనుగుణంగా..

# నూతన పారిశ్రామిక విధానం

### ఏపీ ఐడీపీ (2024-29) రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపుగా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన అవసరముందన్న ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం (2024-29) రూపకల్పనకు కసరత్తు చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించనున్న నేపథ్యంలో పరిశ్రమల శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ పారిశ్రామిక అసోసియేషన్ల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు కలెక్టర్ సృజన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పారిశ్రామిక వర్గాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానం (2015-20), మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## రూ.160 కోట్లతో ఎన్ఆర్జీఈఎస్ పనులు



అలాగే జలజీవన్ మిషన్ కింద బందరు మండలంలో ప్రతి ఇంటికి తాగు నీటి కుళాయి కనక్షన్లు ఇచ్చేందుకు రూ.220 కోట్లతో ప్రతి పాదనలు పంపడం జరిగిందన్నారు. మచిలీపట్నం ఈస్ట్ పరిధిలో చిలకలపూడి రైల్వే గేటు నుండి పెదపట్నం వరకు ఉన్న గ్రామాల్లో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు కు 105 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మచిలీపట్నం సౌత్ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి కుళాయిలకు రూ.115కోట్లతో ప్రతిపాద నలు పంపడం జరిగిందని మంత్రి రవీంద్ర వివరించారు. అమృత్ ఫేజ్-2 కింద మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో పెద్ద ఎత్తున మ్యాచింగ్ ఫండ్స్ మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ టిడ్కో ఇళ్లను మంజూరు చేసి ఈ శ్రావణ మాసం పూర్తయ్యే లోపే గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించా లన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలను కూడా అతి త్వరలో పూర్తి చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కూటమి ప్రభుత్వ పాలన ఉంటుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ సమావేశంలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, టీడీపీ నగర కమిటీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై సెమినార్




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జీవితబీమా కార్యాలయంవద్ద "కేంద్ర బడ్జెట్" పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా పాల్గొన్న సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి, జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజల జీవనానికి ఏమాత్రం ఉపశమనం కలిగించేదిగా లేదని" పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సందర్భంగా చేసిన ప్రకటనలు వాస్తవ ప్రజల జీవనానికి ఏమాత్రం ఉపశమనం కలిగించేవిగా లేవని, ఊహాజనితమైన వృద్ధిరేటు అంచనాలతోనూ, పొంతనలేని గణాంకాలతోనూ కూర్పు చేయబడిందని, కిషోర్ అన్నారు. ఈ బడ్జెట్లో భీమారంగ వృద్ధికి ఏ విధమైన పన్ను రాయితీ. ప్రోత్సాహకాలు ఇవ్వకపోగా పాలసీదారులకు భారంగా పరిణమించిన ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని జీవిత బీమా, ఆరోగ్య బీమాలపై తగ్గించే ప్రతిపాదన చేయకపోవడం వలన ప్రజల పొదుపుపై ప్రతికూల ప్రభావం పడుతుందని కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను స్లాబులలో స్వల్పంగా మార్పులు చేసినప్పటికీ, ఇప్పటికే 30శాతం మేర ఆదాయపు పన్ను చెల్లిస్తున్న ఉద్యోగవర్గానికి ఉపశమనం కలిగించలేదని, నూతన పన్ను విధానంలో పొదుపుపై రాయితీని ఏమాత్రం పెంచకపోవడం ఉద్యోగవర్గాన్ని నిరుత్సాహపరచడంతో పాటు, ప్రజలలో పొదుపు తత్వాన్ని నిర్వీర్యం చేసేదిగా ఉందని పేర్కొన్నారు. గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడానికి అవసరమైన చర్యలు చేపట్టలేదని, సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగాన్ని ఆదుకోవడం కోసం, పెరుగుతున్న నిరుద్యోగాన్ని అరికట్టడం కోసం ఈ బడ్జెట్లో నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సుధాకర్, టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, వై.స్వామినాథ్, బి.మాధుర్, డి.వాసు తదితరులు పాల్గొన్నారు.

# సలహాలు అందించండి

(మొదటిపేజీ తరువాయి)




జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ మీకోసం మీటింగ్ హాల్లో జరిగింది. తొలుత సమావేశంలో ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం 2024-29 ప్రకటించనున్నదని, ఇందుకోసం జిల్లాలో పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ఈ సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు తమ సూచనలు సలహాలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయాలని కోరారు. పారిశ్రామికవేత్తల సూచనలు సలహాలు వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా మెరుగైన పారిశ్రామిక విధానం ప్రభుత్వం అమలు చేయుటకు వీలవుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ మల్లవల్లి పారిశ్రామిక వాడలో ఆహార, వ్యవసాయ, టెక్స్ టైల్ ఉత్పత్తులకు సంబంధించిన పారిశ్రామికవేత్తలు, మచిలీపట్నం ఇమిటేషన్ జ్యుయలరీ, ఆక్వా, ప్లాస్టిక్ పరిశ్రమల, ఎమ్మెస్ ఎంఈ పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామికంగా తమ ఎదుర్కొంటున్న సమస్యలు ఉత్తమ పారిశ్రామిక విధానం అమలుకు సూచనలు, సలహాలు తెలియజేశారు. ముఖ్యంగా ఏ పరిశ్రమ కైనా విద్యుత్తు చాలా ప్రాముఖ్యమైనదని, పరిశ్రమల మనుగడకు విద్యుత్తు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, విద్యుత్ టారిఫ్ ఎంతో కీలకమని, ప్రస్తుత విద్యుత్ టారిఫ్, ట్రూ అప్ చార్జీలు చాలా ఎక్కువగా ఉన్నందున తగ్గించవలసిన అవసరం ఉందని, ప్రస్తుతం అమల్లో ఉన్న పరిశ్రమలకు విద్యుత్ ఇన్సెంటివ్స్ బకాయిలు పేరుకుపోయాయని, వెంటనే పరిశ్రమలకు పెండింగ్ ఉన్న ఇన్సెంటివ్స్ చెల్లించాలని, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం (ఎన్ఓసి) చార్జీలు నాలుగు రెట్లు పెంచారని, జీఎస్టీ తగ్గింపు చేయాలని, గుజరాత్లో అమలులో ఉన్న విధానం పరిశ్రమలకు ఏకగవాక్ష అనుమతులు మంజూరు చేయాలని పారిశ్రామికవేత్తలు కోరారు. 2015- 20 పారిశ్రామిక విధానం చాలా బాగుందని, దీనిలోని అంశాలు నూతన విధానం లో చేర్చాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు సంబంధించి రా మెటీరియల్ సబ్సిడీ ఇస్తే బాగుంటుందని సూచించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో స్కిల్ హబ్ ఏర్పాటు చేయాలని, తద్వారా నైపుణ్యాభివృద్ధికి కృషి చేయడం, పరిశ్రమదారులను నైపుణ్య శిక్షణ పొందిన వారిని ఒకే ప్లాట్ ఫామ్ పైకి తీసుకువచ్చి పారిశ్రామికవేత్తలు క్యాంపస్ ఎంపికలు చేసుకునేలా చూడా లని పలువురు పారిశ్రామికవేత్తలు సూచించారు. ఈఎస్ఐ అమలు చేయాలని, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జయవర్ధన్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికతకు అనుగుణంగా నూతన పారిశ్రామిక విధానం

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామిక విధానం (2023-27), పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, ఎం ఎస్ ఎంఈలు, పారిశ్రామిక అను మతులు, భూ కేటాయింపులు, సిక్ యూనిట్లకు మద్దతు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ తది తరాలపై చర్చించారు. స్థానిక పారి శ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, కళాశాలలతో పారి శ్రామిక యూనిట్ల అనుసంధానం, కొత్త సాంకేతికతలు, పరిశ్రమల కార్యక లాపాలకు అవసరమయ్యే ముడి సరుకు సక్రమ సరఫరా, పారిశ్రామిక క్లస్టర్లు-వసతులు, పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెటింగ్, గవర్నమెంట్ ఈ-మార్కెట్ ప్లేస్ (జీఈఎం), ఈ-ప్రొక్యూర్‌మెంట్ తదితర అంశాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి. సమావేశంలో పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధుల వెలిబుచ్చిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, ఫ్యాప్సియా ప్రెసిడెంట్ వి.మురళీ కృష్ణ, మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ప్రతినిధి కనకదుర్గ, ఏపీఐఐసీ జెడ్ఎం కె.సీతారాం, వీఐఈఎంఏ ప్రతినిధి టీవీ నాగేశ్వరరావు, డీఐఏ ప్రతినిధి ఎల్.జయరాజు, ఏపీఎంఎస్ఎంఈఏ ప్రతినిధి రామచంద్రరావు, డీఐసీసీఐ ప్రతినిధి టి.రాజు, ఫ్లైయాష్ బ్రిక్ యూనిట్ల అసోసియేషన్ ప్రతినిధి కేవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**దస్త్రాలు ధగ్ధం, మాయం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు...**

**ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించండి...**

**గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోండి..**

**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దస్త్రాలను ధగ్ధం చేసిన పాదుచేసిన సంబంధిత అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఉద్యోగుల బదిలీలలో ప్రభుత్వ నిబంధలనలు ఖచ్చితంగా పాటించాలని గ్రీవెన్స్ రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల మదనపల్లి, తిరుపతి, పోలవరం తదితర ప్రభుత్వ కార్యాలయాలలో దస్త్రాల ధగ్ధం సంఘటనలు దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు మరింత అప్రమత్తతో కార్యాలయ పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యాలయానికి సంబంధించిన దస్త్రాలు ధగ్ధం చేయడం చించడం, కనుమరుగు చేయడం వంటి సంఘటనలు జరిగినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత శాఖల అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రాత్రి గస్తీకి వాచ్ మెన్‌ను నియమించుకోవాలన్నారు. కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సరఫరా పరికరాలపై ఆడిటింగ్ నిర్వహించి సంబంధిత అధికారుల నుండి ధ్రువీకరణ పత్రం పొందాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి గడువు ముగిసేవరకు నిరీక్షించకుండ సంబంధిత ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పించి ఆమోదం పొందాలని బదిలీలకు జారీ చేసిన ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సంబంధించి స్వీకరించిన 24 గంటలలోపు లాగిన్ లో ఓపెన్ చేసి సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది నుండి అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రీఓపెన్ కు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలలో న్యాయస్థానాల కేసులకు సంబంధించి కౌంటర్ దాఖలు చేసేందుకు అవసరమైన పూర్తి సమాచారంతో ముందస్తుగా దస్త్రాలను సమర్పించాలన్నారు. కార్యాలయాలలో కోర్ట్ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసుకొని చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా దాఖలు చేసేందుకు వీలుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. త్వరలో జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. సదస్సులో నమోదయ్యే ప్రతి అర్జీని రిజిస్టర్ చేసి అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. సదస్సులపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా.జి. సృజన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 99 అర్జీలను స్వీకరించగా 39 అర్జీలు స్వయంగాను, 60 అర్జీలు ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగింది. ఇందులో రెవిన్యూ - 42, పోలీస్ - 14, మునిసిపల్ కార్పొరేషన్ - 13, డీఆర్డీఏ -4, పంచాయితీరాజ్- 3, కోపరేటివ్ - 3, వైద్య ఆరోగ్య శాఖ - 2, సర్వే, సెటిల్మెంట్-2, మార్కెటింగ్ - 2 అర్జీలు, విద్యుత్ శాఖ, ఏపీఐఐసీ, ఏపీఎస్ఆర్టీసి, ఎన్టీఆర్ వైద్యసేవ, పౌర సరఫరాలు, విద్య, ఉన్నత విద్య, దేవాదాయ, అగ్నిమాపక, మత్స్య, మహిళా శిశు సంక్షేమం, గనులు, రోడ్డు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు చెందిన ఒక్కొక్క అర్జీని స్వీకరించడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం కుమార్, డీఆర్వో వి. శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ ఇ. కిరణ్మయి, డ్వామా పీడీ జె. సునీత, డీటీసీ ఎం. పురేంద్ర, హౌసింగ్ పీడీ రజని కుమారి, ఐసీడీఎస్ పీడీ జి. ఉమాదేవి, డీఎస్ఓ. మోహన్ బాబు, ఉద్యాన అధికారి బాలాజీ కుమార్, సివిల్ సప్లైస్ డిఎం వెంకటేశ్వర్లు, డీపీఆర్వో యు. సురేంద్రనాథ్, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జె. సుమన్, డీఎం%డ%హెచ్ఓ డా.ఎం. సుహాసిని, టిబి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, వివిధ శాఖలను చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి







**రాజీవ్ గాంధీ పార్క్‌ను మరింత సుందరంగా మార్చేందుకు చర్యలు తీసుకోండి**

**కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులకు ఆదేశాలు**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిరంతరం రాజీవ్ గాంధీ పార్క్ నిర్వహణ సక్రమంగా జరుగుతూ ఉండాలని, మరింత సుందరంగా మార్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర సోమవారం రాజీవ్ గాంధీ పార్క్ పర్యటించి పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ ద్వారా నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ పార్క్ నిర్వహణ పరిశీలించారు. తన పరిశీలనలో ఫౌంటైన్లు పనిచేయకపోవడం గమనించి, ఇంజనీరింగ్ సిబ్బంది వెంటనే ఫౌంటెన్ ని మరమతులు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లను సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలు ఇచ్చారు. శని ఆదివారాల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఎంట్రెన్స్ గేట్ వద్ద ఈపాస్ మెషిన్ పెట్టి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రవేశాన్ని కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ గాంధీ పార్క్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలతో అధికారులు రావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులుగా గోవిందరావు నియామకం







**జగ్గయ్యపేట ఆగష్టు 19 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షునిగా పట్టణానికి చెందిన వల్లపునేని గోవిందరావుని చిరంజీవి యువత అభిమాన సంఘాల గౌరవ అధ్యక్షులు కొణిదల నాగబాబు, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రమణ స్వామి నాయుడు నియమించారని, నియామక పత్రాలు కూడా అందచేసారని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు మాట్లాడుతూ చిరంజీవి ఎన్నో సంవత్సరాలుగా తెలుగు చిత్ర పరిశ్రమకి రారాజుగా నిలిచారని, అదే విధంగా ఎన్ని సేవ కార్యక్రమాలు చేసారని, యువతకి రక్తదానం చేసే బాధ్యత ఆయన నుంచే నేర్చుకున్నారని అదే విధంగా రాబోయే రెండు రోజుల్లో చిరంజీవి జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చిరంజీవి అభిమానుల్లో ఒకరైన పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించారని ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకుని నేడు ఉపముఖ్యమంత్రి పదవి వరించింది అని, అటు జనసేన నాయకులు కార్యకర్తలను కూడా కలుపుకుని ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. నాకు ఈ అవకాశం కలిపించిన అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు యస్.కృష్ణప్రసాద్, యల్. శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఇల్లూరి సుగుణబాబు, రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, కృష్ణా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు వర్రే హనుమ ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలిపారు.

నియోజకవర్గ కమిటీలలో భాగంగా నియోజకవర్గ ఉపాధ్యక్షుడుగా సురం సుధీర్, ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా లింగాల అరవింద్, పట్టణ అధ్యక్షుడుగా జక్కంపూడి మల్లిఖార్జున్, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడుగా పోట్లకాయల నాగయ్య, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడుగా చంద్రకాంతి నవీన్ కుమార్, వత్సవాయి మండల అధ్యక్షులుగా దారెల్లి చిరం జీవి, జాయింట్ సెక్రటరీగా అరిగేళ్ల త్రిశాంత్‌ని నియమించటం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్, షేక్ షౌకత్, జగ్గయ్యపేట మండల జనసేన అధ్యక్షులు తులసి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా విఖనస జయంతి వేడుకలు



**జగ్గయ్యపేట ఆగష్టు 19 మేజర్ న్యూస్ :** విఖానస ఆగమ కుల గురువు విఖనస మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో విఖనస జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూ మాటి జయ నరసింహాచార్యులు, తూ మాటి కిరణ్ యోగానందల ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాం పురంలో ఉన్న శేషాచల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ( కొత్త వెంకటేశ్వర స్వామి) ఆలయంలో ఉదయం విఖనస మహర్షి మూలవిరాట్ మూర్తికి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలను ప్రత్యేక అలంకారాలను అనంతరం ప్రత్యేక పూజల ను నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా విఖ నసమహర్షి జయంతి విశేషాలను వైఖానస అర్చక ప్రముఖులు తూమాటి జయ నరసింహాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఖనస ప్రముఖులు సిరికొండ పురుషోత్తమాచార్యులు, వేదాంతం వెంకటాచార్యులు, అలహరి చక్రపాణి, వేదాంతం శ్రీధరాచార్యులు, గుడిపూడి భాను ప్రకాష్, మారుతి ప్రసాద్, వేదాంతం ఆంజనేయచార్యులు తదితర వైఖానస ప్రముఖులు అర్చకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేటలో ఘనంగా విఖనస జయంతి వైఖానస ఆగమ కుల గురువు విఖనస మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో విఖ నస జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తూ మాటి జయ నరసింహాచార్యులు, తూ మాటి కిరణ్ యోగానంద ల ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శేషాచల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ( కొత్త వెంకటేశ్వర స్వామి) ఆలయంలో ఉదయం విఖనస మహర్షి మూలవిరాట్ మూర్తికి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకాలను ప్రత్యేక అలంకారాలను అనంతరం ప్రత్యేక పూజల ను నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా విఖ నసమహర్షి జయంతి విశేషాలను వైఖానస అర్చక ప్రముఖులు తూ మాటి జయ నరసింహాచార్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఖానస ప్రముఖులు సిరికొండ పురుషోత్తమాచార్యులు, వేదాంతం వెంకటాచార్యులు, అలహరి చక్రపాణి, వేదాంతం శ్రీధరాచార్యులు, గుడిపూడి భాను ప్రకాష్, మారుతి ప్రసాద్, వేదాంతం ఆంజనేయచార్యులు తదితర వైఖానస ప్రముఖులు అర్చకులు పాల్గొన్నారు.



## దేదీప్యమానంగా శివాలయం శంకుస్థాపన



**మొవ్వ (ఆగస్టు 19) మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అయ్యంకి గ్రామ శివారు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్వగ్రామమైన కారకంపాడు గ్రామంలో బాలా త్రిపుర సుందరి సమేత శ్రీముఖ లింగేశ్వర స్వామి వారి దేవాలయ శంకుస్థాపన సోమవారం దేదీప్యమానంగా జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ పలువురు అధికారులు భక్తులు పాల్గొన్నారు. శివాలయం శంకుస్థాపన కార్యక్రమంతో గ్రామమంతా శివన్నామ స్మరణలతో మారు మ్రోగింది.

## సీఐ వైవీఎల్ నాయుడును కలిసిన టీడీపీ నాయకులు



**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** నందిగామ సిఐగా బాధ్యతలు స్వీకరించిన వై వి ఎల్ నాయుడు ని టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మనోతుల శ్రీరామ్, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు ఇమామ్ జానీ,షేక్ ఇస్మాయిల్, అచ్చి చిన్నబాబు,చలమాల కృష్ణ, షేక్ ఇమామ్, షేక్ అసిమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన సదస్సు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలతో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 20 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక తుమ్మలపల్లి కళాక్షేతంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ సివియన్ భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు వివిధ శాఖలకు చెందిన కేంద్ర, రాష్ట్రస్థాయి అధికారులు హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంక్‌లకు చెందిన లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చెయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ది పొందాలనుకొనే ప్రజలందరూ పాల్గొని ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి నేత్రాలు, శరీరం దానము



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన నాగాయలంక 7వార్డు కి చెందిన తలశిల ఊర్మిళ (85) సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. నేత్రాలు ఇంకో ఇద్దరికి చూపును ఇస్తాయి అని భావించిన కుటుంబ సభ్యులు కళ్ళు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి విజయవాడ వారికీ, శరీరాన్ని ఆశ్రమం మెడికల్ కాలేజీ ఏలూరు వారికి దానంగా ఇచ్చారు. ఆమె పిల్లలు తలశిల రాజారావు,తలశిల ప్రసాద్, తలశిల శివ,కుటుంబ సభ్యులు సహకారం తో సుదర్శి మానవతా సేవా సంస్థ వారిద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా. ఇది 206 నేత్ర దానము, 8 వ శరీరం దానం అని సంస్థవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నేత్రదాన మోటివేటర్లు తలశిల రఘు శేఖర్, కనిగంటి నారాయణ, సజ్జా గోపాలకృష్ణ, సజ్జా గోపి, వాచ్ షాప్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీ పడే ఫోటోగ్రాఫర్లు ఉండటం గర్వకారణం







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగువారిలోనూ ప్రపంచంతో పోటీ పడే స్థాయి ఫోటోగ్రాఫర్లు ఉండటం గర్వకారణం అని నవ్యాంధ్ర తొలి ఉపసభాపతి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 185వ ప్రపంచ ఫోటోగ్రాఫీ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అండ్ ఫోటోగ్రాఫి డిపార్ట్‌మెంట్ పాకల్టీ స్కాలర్స్ స్టూడెంట్స్ ఆద్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ అవార్డు ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్ ఫోటో ఎగ్జిబిషన్ తిలకించి అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆద్వర్యంలో అంతర్జాతీయ ఫోటోగ్రాఫి వేడుకలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయం అన్నారు. ప్రతి యూనివర్సిటీలో జర్నలిజం అనుబంధ ఫోటోగ్రాఫీ కోర్సులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఫోటోగ్రాఫర్లు శాస్త్రీయంగా మరింత ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు యూనివర్సిటీలు ప్రత్యేక కోర్సులు ఏర్పాటు చేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వార్త ఎంత రాసినా ఫోటో లేకపోతే ప్రభావం ఉండదని, జీవం ఉట్టిపడే ఫోటోలు తీస్తున్న ఫోటోగ్రాఫర్లు సమాజాన్ని కదిలిస్తున్నారన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు ఫోటోగ్రాఫర్లకు ఋణపడి ఉండాలన్నారు. నాయకుడికి గుర్తింపు ఫోటోతోనే సాధ్యం అని నాటి స్వాతంత్ర్యోధ్యమ ఘట్టాల గురించి అప్పటి ఫోటోగ్రాఫర్లు తీసిన అనేక ఫోటోలు జాతీయోధ్యమానికి ప్రత్యేక సాక్షులుగా నిలుస్తాయని తద్వారా నేటి తరాల వారు నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గోన్న జాతీయోధ్యమ నాయకుల గురించి తెలుసుకునే అవకాశం కల్గుతుందన్నారు.

### ఫోటో సమాజాన్ని కదిలించాలి

1977 నాటి దివిసీమ ఉప్పెన ఫోటోలు ప్రపంచాన్ని కదిలించాయని, ప్రపంచ దేశాల వారు దివిసీమకు వచ్చి ఇక్కడి అభాగ్యులను ఆదుకునేందుకు బాటలు వేశాయన్నారు. సమాజానికి ఉపయోగపడే రంగం అయిన ఫోటోగ్రాఫిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అభాగ్యుల సమస్యను ఎత్తి చూపేలా ఉండే ఒక ఫోటో మానవత్వాన్ని, దాతృత్వాన్ని మేలుకొలిపి అభాగ్యుల కష్టాలను తీర్చేందుకు కారణం అవుతుందన్నారు. ఫోటోగ్రాఫర్లు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని, సమాజాన్ని తట్టి లేపాలన్నారు. సమాజంలో జరిగే చెడును చిత్రీకరించి సమాజాన్ని కదిలిస్తూ మానవత్వాన్ని మేలుకొల్పలాని పిలుపునిచ్చారు. నేడు విపరీతంగా పెరిగిన సెల్ఫీ ట్రెండ్ గురించి మండలి మాట్లాడుతూ సెల్ఫీ అంటే ఫోటో కాదని, సెల్ఫీ అంటే నీలోని నిన్ను చూసుకోవడం, అప్పుడప్పుడు నిన్ను నువ్వు రివ్యూ చేసుకోవడం, సెల్ఫీ అంటే లెన్స్ అవతల నీ జీవితం ఉంది. చూడకపోతే చేజారిపోతుందని తెలుసుకోవడం అన్నారు. నేడు సెల్ఫీ మోజులో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. చక్కని ఛాయా చిత్రాలు తీస్తూ ఫోటో గ్రాఫి రంగంలో రాణిస్తూ ఉన్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ విసి కె గంగాధర్‌రావు, ఇన్‌చార్జ్ రెక్టర్ కె రత్నశీలమణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రర్ జి సింహాచలం, ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపాల్ సిహెచ్ స్వరూపారాణి, జర్నలిజం అండ్ మాస్ కమ్యునికేషన్ డిపార్ట్‌మెంట్ బోర్ట్ ఆఫ్ స్టడీస్ హెడ్ అండ్ చైర్మన్, కాంటెస్ట్ చైర్మన్ జి అనిత,ఎ.ఎన్.యు ఫోటోగ్రాఫి కోర్సు గెస్ట్ ఫాకల్టీ కాంటెస్ట్ కో ఆర్డినేటర్ టి శ్రీనివాసరెడ్డి, దివిసీమ సీనియర్ ఫోటోగ్రాఫర్ సింహాద్రి కృష్ణప్రసాద్‌లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్‌కు యునివర్సిటీ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. అవార్డు ప్రదానోత్సవంలో ఉత్తమ ఫోటోగ్రాఫర్లను యూనివర్సిటీ ఫోటోగ్రఫి కోర్సు ఫాకల్టీకి బుద్ధప్రసాద్ ఘనంగా సన్మానించారు. చివరిగా పలు నూతన రచనలను బుద్ధప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చు

## ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాటి శుభాకాంక్షలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక్క చిత్రంతో చెప్పొచ్చని, అదీ ఫొటోగ్రఫీకి ఉన్న శక్తి అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చరిత్ర ను సచిత్రంగా ముందు తరాలకు అందించడంలో కూడా ఫొటోగ్రఫీ పాత్ర ఎనలేదని కొనియాడారు. ప్రతిఒక్కరి జీవితాల్లోని గతాన్ని, అందమైన అనుభూతుల్ని పదిలంగా భద్రపరచడంలో ఛాయాచిత్రాలకు ఏవీ సాటి రావన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో జర్నలిస్టులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కెమెరా చేతపట్టి స్వయంగా ఫొటోలు తీశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫొటోగ్రఫర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారందరికీ హామీ ఇచ్చారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట ఆగష్టు 19 మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూస్ లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. డాగురె కెమెరా తయారు చేసి ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఫోటోగ్రాఫర్ల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పలువురు గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీలోని నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి







**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రతిరోజూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్న ఫోటోగ్రఫీలోని నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని, జిల్లా పరిషత్ సెంటర్ సమీపంలో గల కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్వెస్ మండే డాగూరే కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపాల్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ కాలానుగుణంగా ఫోటోగ్రఫీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, సాంకేతిక అభివృద్ధితో ఫిల్మ్ నుండి డిజిటల్ కెమెరాలకు రూపాంతరం చెంది ఎంతో అభివృద్ధిని సాధించింది అన్నారు. ప్రస్తుతం ప్రతి సెల్ ఫోన్ లోనూ అధునాతనమైన ఫీచర్లతో అందరికీ అందుబాటులోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఫోటోగ్రఫీలోని నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని సూచించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంత్రి ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బండి రామకృష్ణ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, నాలుగో డివిజన్ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఝాన్సీ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, మచిలీపట్నం డివిజన్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ల సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన స్పందన బాలలు





**గన్నవరం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం బాలలు రాఖీ పౌర్ణమి సందర్భంగా గన్నవరం మండల అధికారులకు సోమవారం రక్షాబంధన్ తెలుపుతూ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ సృష్టిలో ఎన్నో బంధాలు ఉన్నా, అన్నా చెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ల బంధం అపురూపమైనదని అమూల్యమైనదని, అనునిత్యం మధురబంధాలు నిలిచి ఉంటాయని ఆమె అన్నారు. గన్నవరం మండల అధికారులైన తహసీల్దార్ శివయ్య, ట్రెజరీ ఆఫీసర్ నాగరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వి శివ ప్రసాద్, సబ్ రిజిష్టర్ కల్లెం వెంకటేశ్వరరావు, మండల పరిషత్ అధికారి సత్య ప్రసాద్, మండల పరిషత్ ఆఫీస్ సూపర్డెంట్ ప్రసాద్ ఎంతో ఆప్యాయతతో ప్రేమాభిమానాలతో స్పందన బాలలను దగ్గరకు తీసుకున్నారని రజిత వెంకట్ అన్నారు. ముఖ్యంగా తహసీల్దార్ శివయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వి శివ ప్రసాద్ మా స్పందన బాలల పట్ల చూపించిన ఆదరణ ప్రేమకు వారి సామాజిక స్ఫూర్తికి నిదర్శనమని, దివ్యాంగులకు చేస్తున్న సేవాకార్యక్రమాలకు అధికారులంతా ప్రశంసలను తెలపడంతో మా సంస్థకి మరింత సామాజిక బాధ్యత పెరిగిందని అమె అన్నారు. అధికారులను వారికి సమయం ఉన్నప్పుడు ఒక్కసారి సందర్శించాలని కోరడం జరిగిందని రజిత తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చేస్తున్న సేవాకార్యక్రమాల్లో చేయూత ఇస్తామని మండల అధికారులు తెలియజేసారని రజిత వెంకట్ తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సిబ్బంది బావిశెట్టి ప్రదీప్, పూజిత, ఐశ్వర్య సింధు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మండలి స్వగృహంలో రాఖీ వేడుకలు







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అక్క - తమ్ముళ్లు, అన్నా -చెల్లెలు ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఇంట ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మీ దంపతుల పెద్ద కుమార్తె శీలం కృష్ణ ప్రభ తన సోదరుడైన నియోజకవర్గ జనసేన యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు బుద్ద ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ (రాజా)కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు జరుపుకుంటున్న అక్కా తమ్ముళ్లకు, అన్నా చెల్లెమ్మలకు మండలి వెంకట్రామ్ శుభాకాంక్షలు తెలిపారు. భావిభారత పౌరులు సోదర భావంతో మెలగాలని మండలి వెంకట్రామ్ అన్నారు. విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆద్వర్యంలో రాఖీ పర్వదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌కు విద్యార్ధులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశీభట్ల నాగ సూర్య తేజ నేతృత్వంలో విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్ధులు, మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మీకి మండలి వెంకట్రామ్- సాయి సుప్రియ దంపతులకు రాఖీలు కట్టి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా చిన్నారులకు మండలి వెంకట్రామ్ నోట్ బుక్స్, చాక్లెట్స్, పెన్నులు అందచేసి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎం.ఈ.ఓ కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులకు విద్యార్థులు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎఓ తుంగల శ్రీనివాసరావు, ఉపాధ్యాయునిలు స్వాతి, శీరీషలతో పాటు పలువురు పాల్గొన్నారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబుకు వీర మహిళ కృష్ణకుమారి రాఖీ కట్టి అన్న శేషుబాబు నుండి ఆశీర్వాదం పొందారు.

# ప్రతి ఇంట రక్షాబంధన్

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆత్మీయ అనురాగాలకు చిహ్నంగా పుట్టింటికి చేరిన ఆడపడుచులు, ఆనందంతో సోదరులు, పల్లె ప్రాంతాల్లో రక్షాబంధన్ సందడి కొట్టొచ్చినట్లుగా కనిపించింది. నాకు నువ్వు రక్షా, నీకు నేను తోడు అని చాటేది రక్షాబంధన్. సోదరసోదరీమణుల మధ్య తరిగిపోతున్న బంధాలను అనుసంధానించే వేడుక ఈ రక్షాబంధన్. రక్తం పంచుకుని పుట్టిన ఇద్దరి మధ్య ఓ చిన్న దారం బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఓ చిన్న మిఠాయి ఆ ఇద్దరి మధ్య తియ్యని అనురాగాన్ని రెట్టింపు చేస్తుంది. ప్రతి ఇంటిలోనూ ఆప్యాయత, అనురాగాలకు వేడుకగా జరుపునే పండుగే రక్షాబంధన్. సోమవారం రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని పుట్టింటికి చేరిన ఆడపడుచులు ఆనందంతో సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపిస్తున్నారు. ఏనాటిదో ఈ బంధం కానీ రక్షాబంధన్ గురించి పురాణాలు ఇతిహాసా ల్లోనూ ప్రస్తావించారు. శ్రీరాముడికి కౌసల్య రాఖీ కట్టిందని, శకుంతల తన గారాల కొడుకు భరతుడికి శత్రుభయం లేకుండా తాయత్తు కట్టిందని దీనినే రాఖీ అని పిలుస్తారని కథలు కోకొల్లాలుగా ఉన్నాయి. రక్షాబంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమి లేదా జంజ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెల్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచికంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు కానీ, తమ్ముడికి కానీ ప్రేమ సూచికంగా సోదరి రాఖీ కట్టడం ఈ పండుగ విశేషం. రాఖీ అనగా రక్షణబంధం. చెల్లె తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. సాధారణంగా జంజాన్ని ధరించే వారు ఈ రోజునే పాతది వదిలి కొత్తదాన్ని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంజాల పౌర్ణమి అయిన ఈ రోజున గాయిత్రి పూజ చేసి కొత్త యజ్ఞపవేతాన్ని ధరించి పాతది తీసివేస్తారు. సోదరి సోదరుల అనుబంధానికి చిహ్నంగా జరుపుకునేదే రాఖీ పౌర్ణమి.



## అక్క చెల్లెమ్మలకు రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఆత్మీయతకు అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పూర్ణిమ సందర్భంగా అక్క చెల్లమ్మలకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంరక్షణ లక్ష్యంగా కూతమి ప్రభుత్వం నడుచుకుంటుందని హామీ ఇచ్చారు. టీడీపీ ఏర్పాటు నుండి మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ వచ్చింది అని ఇకపై కూడా అదే విధమైన ప్రాధాన్యం ఇస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళల పేరుపై ఇచ్చే సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే అని, మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. రక్షా బంధన్ సాక్షిగా మహిళల రక్షణకే మా తొలి ప్రాధాన్యం అని అన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి చిహ్నం, అక్క తమ్ముళ్ల ప్రేమాభి మానానికి ప్రతిబింబం బంధానికి భరోసా అయినా రక్షాబంధనాన్ని నందిగామ మండలంలో సోదరీ సోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సోదరులకు సోదరీమణులు రక్షాబంధన్ కట్టి వారికి మిఠాయిలు తినిపించి సోదరుల ఉన్నతిని కోరుకుంటూ ప్రేమాభిమానాన్ని చాటుకున్నారు.

## సంప్రదాయంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**గన్నవరం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** గన్నవరంలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది మహిళలు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రాఖీలు కడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేకంగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయంలో సోదర-సోదరీ అనుబంధం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతే తమ లక్ష్యమని అన్నారు.

## ఆసుపత్రిలో చిరంజీవి అభిమానులు పండ్లు పంపిణీ



**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకుని నందిగామ నియోజకవర్గ అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో జన్మదిన వారోత్సవాలను వివిధ సమాజ సేవా కార్యక్రమాల వారం రోజులపాటు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి వరుణ్, చిరంజీవి యువత సభ్యులు కామిశెట్టి వెంకటేశ్వరరావు, పూజారి రాజేష్, షేక్ మొహమ్మద్, సింగంశెట్టి శ్రీనివాస్, కొంగర రామకృష్ణ, షేక్ అజారుద్దీన్, కొమ్మవరపు నరసింహస్వామి, సతీష్, కొత్తరాం గోపాల్, పాటి రాజేష్ పలువురు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో పీజీఆర్ ఎస్ అర్జీల స్వీకరణ



**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ ద్వారా అర్జీలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 13 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ. రవీంద్ర రావు అర్జీలను సంబంధిత అధికారులకు సకాలంలో పరిష్కారించవలసినదిగా తెలియజేశారు. వాటిలో పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ -5, రెవిన్యూ డిపార్ట్మెంట్ 7, మున్సిపల్ డిపార్టుమెంటు ఒకటి అర్జీలు వచ్చాయి.

## మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన మారుతి తండ్రికి 7 ఏళ్లు కఠినకారాగార జైలు శిక్ష, జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ఫిర్యాదికి గతంలో పెళ్లి అయ్యి ఇద్దరు ఆడ పిల్లలు సంతానం ఉన్నట్లు, కొద్దిరోజులకు వారు విడిపోయి మరొక వ్యక్తితో రెండో వివాహం చేసుకుని తన పెద్ద కూతురు (17)తో కలిసి నివాసం ఉంటున్నట్లు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా ఫిర్యాది ఇంటిలో లేని సమయంలో మారుతి తండ్రి సదరు బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూన్నాడని సదరు బాలిక ఫిర్యాదికి చెప్పగా గట్టిగా మందలించినట్లు, అయినా సరే మారుతి తండ్రి తన ప్రవర్తన మార్చుకోకుండా అదే విధంగా చేస్తుండటంతో ది.21.12.2018న అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై పోలీసు వారు పోక్సో యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసు సదరు కేసును దర్యాప్తు చేసి నిందితుడైన మారుతి తండ్రిని ది.23.12.2018న అరెస్ట్ చేసి సి.ఎం.ఎం కోర్ట్‌లో హాజరు పరచి రిమాండ్ కు తరలించారు. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేశారు. విచారణ అనంతరం నిందితుడు విజయవాడ న్యూ ఆర్ ఆర్ పేటకు చెందిన దన్నె ఆనందరాజు (37) పై నేరం ఋజువైనందున సోమవారం విజయవాడ పోక్సో కోర్టు, ఇన్‌చార్జ్ జడ్జి తిరుమల వెంకటేశ్వర్లు నిందితుడు కి ఏడూ సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష, రూ.10,000ల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గుజ్జుల నాగి రెడ్డి సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ సత్య శ్రీనివాస్, అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసు, సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది సాక్షులను విచారించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 18 ఫిర్యాదులు




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రథమ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 18 ఫిర్యాదులు అందినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును శఖాధిపతులు స్వయంగా ఫీల్డ్ కి వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నారని, ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో దరఖాస్తు చేస్తున్నామని, సంతృప్తికరమైన పరిష్కారం ఇచ్చిన తర్వాతే ఆ ఫిర్యాదును ఆన్లైన్లో క్లోజ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అనధికార ఆక్రమణలు, వాటర్ పైప్లైన్



మరమతులు, అనధికార పార్కింగ్ ఫీజు వసూలు, ట్రాఫిక్ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లు, బారి గేట్లు, ట్రాఫిక్ ఇండికేటర్ల ఏర్పాటు, ఓపెన్ డ్రైన్, సెల్ టవర్ నిర్మాణానికి అభ్యంతరం, వీధి దీపాల సమస్య, వీధి కుక్కల సమస్య, మంచినీటి మరమ్మతుల కొరకు తవ్విన రోడ్లను పూడ్చుట, అనధికార కట్టడాలు, ఖాళీ స్థలంపై పన్ను వంటి సమస్యలపై ఫిర్యాదులు అందుకని సత్వర సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన 9 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించినవి నాలుగు, పన్ను సంబంధించినవి రెండు, ప్రజారోగ్యం, ఎస్టేట్ విభాగం, వెటర్నరీ విభాగానికి సంబంధించిన ఒక ఫిర్యాదు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు అడిషనల్ కమిషనర్ (జనరల్ )డాక్టర్ ఏ.మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి. సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ శ్రీరామచంద్రమూర్తి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి. రత్నవళి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

# అందరి వాడు నడకుదిటి నరసింహారావు



### బందరు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతారు

### రాజకీయాల్లోకి రావడానికి ఆయనే స్ఫూర్తి

### నడకుదిటి నరసింహారావు జయంతి వేడుకల్లో

### మంత్రి కొల్లు రవీంద్ర భావోద్వేగం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు చరిత్రలో చిరస్మరణీయుడు నడకుదిటి నరసింహారావు అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన నడకుదిటి నరసింహారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పిలిచిన వెంటనే పలికే మనిషిగా బందరు ప్రజల్లో నిలిచిపోయారన్నారు. అలాంటి వ్యక్తి తప్పుడు కేసులో నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు కన్నీరు పెట్టుకున్నారని, ఆ దిగులుతోనే మూడేళ్ల క్రితం కన్ను మూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిషింగ్ హార్బర్, కేంద్రీయ విద్యాలయం, భారత్ సాల్ట్ నిర్మాణం, సిమెంటు రోడ్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో బందరు వాసుల గుండెల్లో చెక్కు చెదరని స్థానం సంపాదించుకున్నారు. బలహీన వర్గాల గొంతుకను చట్ట సభల్లో వినిపించిన వ్యక్తి అన్నారు. మత్స్య శాఖ మంత్రిగా ఉంటూ మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ ప్రవేశపెట్టిన ఘనత నడకుదిటిదేనన్నారు. ఆయన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని, ఆయన మార్గదర్శనంలోనే అడుగులు వేశానని అన్నారు. త్వరలోనే ఆయన పుట్టిన ప్రాంతమైన గిలకల దిండి మత్స్యకార ప్రాంతంలో మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, సొంత నిధులతో విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుడతానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

## ఘనంగా నడకుదుటి నరసింహారావు 74 జయంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నడకుదుటి నరసింహారావు 74 జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి బీసీ నాయకులు మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడ్డంరాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రిగా వారు చేసిన సేవలు రాష్ట్ర ప్రజలు మరువరని ముఖ్యంగా మచిలీపట్నం మురికివాడగా రోడ్ల లేమితో ఉన్న పరిస్థితి నుండి సిమెంట్ రోడ్లుగా మార్చి పక్కా ఇళ్ల నిర్మాణం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేసి దారిద్ర రేఖకు దిగువనున్న వారికి వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. వారు లేని లోటు బీసీ సమాజానికి రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్రకు తీరని లోటని అన్నారు. నిజాయితీ అత్యంత నమ్మకం కలిగిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అత్యంత ప్రీతిపాత్రుడుగా నరసింహారావు రాజకీయ జీవితం కొనసాగిందని అదే పరంపరను నేడు రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర కొనసాగిస్తూ బందరు అభివృద్ధికి కృషి చేస్తున్నారని మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు తమ వంతు సహకారం అందిస్తామని బీసీ నాయకులు జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు పేర్కొన్నారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో "60" ఫిర్యాదులు






**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు అడ్మిన్ డి.సి.పి. ఎం.కృష్ణమూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 60 ఫిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తె లుసుకుని వాటిని త్వరితగతి న పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టే షన్ ఎస్.హెచ్.ఓలతో మా ట్లాడి సత్వరమే చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. సోమవారం అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించి నవి 11, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 08, భూవివాదాలకు సంబంధించినవి 05, వేధింపులకు సంబందించి 04, వివిధ మోసాలకు సంబంధించినవి 19, దొంగతనాలకు సంబంధించి 03, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 10, మొత్తం 60 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. ఎం.కృష్ణమూర్తి నాయుడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన నేపథ్యంలో వినూత్న కార్యక్రమాలు





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ అధికారులు, ఎన్.జీ.ఓ. ల ఆధ్వర్యంలో సోమవారం రక్షాబంధన్ సందర్భంగా హెల్మెట్ ధరించి బైకులను నడిపిన వారిని, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులను, యూనిఫాం ధరించిన ఆటోలను నడుపు వారిని, మోటారు వాహన చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందిస్తూ నలందా కళాశాల ఎన్.సి.సి.విద్యార్థినులతో రక్షాబంధన్ కట్టించడం జరిగింది. అదేవిధంగా సదరు వాహనదారులు ఇతర వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా వారిని ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా చట్టాన్ని గౌరవిస్తూ, ప్రాణానికి విలువనిస్తూ సమాజానికి ఆదర్శంగా హెల్మెట్ ధరించిన, చట్టాలను గౌరవించిన వాహనదారులను అభినందించారు.. అదేవిధంగా రోడ్డు ప్రమాదములను నివారించుటకు సమాజంలో ప్రతి పౌరుడు తప్పనిసరిగా చట్టాలను గౌరవిచాలని, ప్రతిఒక్కరూ తమతమ గమ్య స్థానములకు సురక్షితంగా వెళ్ళేందుకు రహదారి నియమ నిభంధనలకు అనుగుణంగా మోటారు వాహన నిబంధనలను పాటిస్తూ వాహనములను నడపాలని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమములో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., డి.ప్రసాద్, ఇన్స్పెక్టర్లు, వీడు రోడ్ సేఫ్టీ సంస్థ ఎం. వాసు, నలందా కళాశాల ఎన్.సి.సి.విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలి




## మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మలుపెద్ది రత్న కుమారి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వైద్యురాలిపై అత్యాచారం చేసిన నిందితులకు మరణశిక్ష విధించాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మలుపెద్ది రత్న కుమారి డిమాండ్ చేసారు. కోల్కతాలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనను ఖండిస్తూ వక్కలగడ్డలోని కమలానెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో సోమవారం చల్లపల్లి మండలం కొవ్వత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న కుమారి మాట్లాడుతూ కోల్ కత లో జూనియర్ డాక్టర్ ప్రభుత్వాస్పత్రిలో విధుల్లో ఉండి సమావేశ మందిరంలో సేద తీరుతున్న సమయంలో ఆమెపై కొంతమంది కామాంధులు హత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు చూస్తుంటే దేశం ఎటు పోతుందో అనే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందని ద్రాక్షగానే ఉన్నాయని పేర్కొన్నారు. అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరిగిన నాడే దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మాగాంధీ చెప్పిన విషయం నేటికీ సాకారం కాలేదన్నారు. మహిళలకు రక్షణకల్పించే విషయంలో వ్యవస్థలో ఉన్న లోపాలను పాలకులు సరిదిద్దటం లేదని విమర్శించారు. ఉన్నావ్, బిల్కీస్ భాను వంటి అనేక సంఘటనలు జరిగినా ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శించారు. విద్యార్థినిలు, మహిళలకు ఇంటా, బయట, పని ప్రదేశాల్లో రక్షణ కరువైయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యం జరిగే ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పిస్తూ 2022లో తీసుకువచ్చిన బిల్లు అమలులోకి రాలేదన్నారు. కేంద్ర రక్షణ చట్టాన్ని వైద్య విద్యార్థుల కోసం అమలు చేస్తామని ఎందుకు హామీ ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు.. కోల్కతాలో జరిగిన హత్యాచారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణం కేంద్ర రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ హత్యాచార కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వేగంగా విచారణ చేసి కామాంధులను కఠినంగా శిక్షించాలని, వైద్య విద్యార్థులకు కేంద్ర రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలపై అఘాత్యలకు పాల్పడితే మరణ శిక్ష విధించేలా బలమైన చట్టాలను తీసుకురావాలని కోరారు.

సీపీఐ జిల్లా నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ మహిళా ముఖ్యమంత్రి నాయకత్వం వహిస్తున్న పశ్చిమబెంగాల్లో ఒక మహిళపై ఇలాంటి ఘోరమైన అత్యాచారం జరిగిన ఇప్పటివరకు నిందితులను చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఇలాంటి ఘటన పునరాగాం కాకుండా ఉండాలంటే కఠినమైన చట్టాలను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వల్లూరు ఉమా, మహిళా సమైక్య నాయకులు అట్లూరి స్వరూప, మైనేనికమల, వెల్లంకి శ్రీదేవి, కుర్రా అరుణ, వెలివెల మాధవి, దాసరి సుభద్ర దేవి, వాణి, లక్ష్మి, రైతు సంఘం నాయకులు అట్లు వెంకటేశ్వరావు మల్లుపెద్ది బోసు తదితరులు పాల్గొన్నారు.

## బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, శుక్ర పక్షం, పౌర్ణమి తిథిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్ర స్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లును ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.

## ఆర్‌సీఎం చర్చి నుండి ప్రధాన రహదారి వరకు డ్రైనేజి నిర్మాణం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆర్.సి.ఎం చర్చి నుండి పులిగడ్డ– అవనిగడ్డ ప్రధాన రహదారి వరకు మండల పరిషత్ వారు డ్రైనేజి నిర్మాణం కోసం 12 లక్షలు నిధులు మంజూరు చేయగా, డ్రైనేజి పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ సోమవారం ఆ ప్రాంత వాసులు పి.గోపాలరావు, డి.విజయ్ కుమార్, జె.రమేష్‌లతో పాటు పలువురు ఎం.పి.డి.ఓ ఎం.మరియాదేవికి తమ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఆ సమయం ఎన్నికల సమయం కావడంతో కాంట్రాక్టర్ సింహాద్రి లంకేశ్వరరావు కొంత కాలం పనిని వాయిదా వేయడం జరిగిందని, నూతన ప్రభుత్వం ఏర్పడి 3 నెలలు దాటినప్పటికి పనులు ప్రారంభించలేదని, ఈ విషయం శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకువెళ్ళగా ఇంతకుముందు ఎవరూ ఏ పని చేయటానికి అనుమతి పొందినారో వారే సదరు పనులు చేసుకోవాలని చెప్పినారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ రోడ్డు డ్రైనేజి గురించి గత నెలలో ఫెంక్షన్ ఇచ్చేందుకు వచ్చిన పంచాయితీ వారికి కూడా చెప్పడం జరిగిందని, ఏ చిన్నపాటి వర్షం వచ్చినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని తగిన పరిష్కారం చూపి డ్రైనేజి నిర్మాణ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## ఘనంగా లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ చర్చ్ వార్షికోత్సవం




**జగ్గయ్యపేట ఆగస్టు 19 మేజర్ న్యూస్ :** మండలంలోని మల్కాపురం గ్రామంలో లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ ఇ ఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం స్థానిక సంఘకాపరి టి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు క్రైస్తవ పాటలు, నృత్యాలు, నాటికతో ఆహుతులను అలరించారు. అనంతరం ఖమ్మం పరిచయకులు బ్రదర్ దీవెన కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పాస్టర్లు శ్యాంసన్, ఏ రాజారావు, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని మల్కాపురం గ్రామంలో లేమన్స్ ఇవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ ఇ ఎఫ్) చర్చ్ 89వ వార్షికోత్సవం స్థానిక సంఘకాపరి టి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు క్రైస్తవ పాటలు, నృత్యాలు, నాటికతో ఆహుతులను అలరించారు. అనంతరం ఖమ్మం పరిచయకులు బ్రదర్ దీవెన కుమార్ వాక్యోపదేశం చేశారు. అనంతరం ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి పాస్టర్లు శ్యాంసన్, ఏ రాజారావు, సంఘస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సైగా దుర్గా మహేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** చందర్లపాడు, పోలీస్ స్టేషన్ ఎస్సైగా మోర్ల దుర్గామహేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మహిళా సమస్యలు పై ప్రత్యేక దృష్టి సారిస్తాం అని తెలిపారు. అంతే కాకుండా మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తమను కలవచ్చునని ఆయన తెలిపారు. ఎటువంటి అసాంఘిక సంఘటనలు, కార్యకలాపాలు జరిగిన, వాటిని ప్రోత్సహించినవారు ఎవరైనా ఉపేక్షించేది లేదని అన్నారు.



## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ట్రాక్టర్ బహుకరణ

**పెనుగంచిప్రోలు ఆగస్టు19 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీ అమ్మవారి దేవస్థానమునకు గ్రామమునకు చెందిన కర్ల భాస్కరరావు,పద్మావతి కుమారుడు కర్ల శ్రీను పద్మావతి వారి కుమారుడు ఆదిత్య, కోడలు సాయి భవ్య కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి సుమారు ఆరు లక్షల విలువగల స్వరాజ్ ట్రాక్టర్ ను దేవస్థానంకు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసే అమ్మవారి శేషు వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి జివిడిఎన్ లీలా కుమార్, ఆలయ మాజీ చైర్మన్లు నూతలపాటి చెన్నకేశవరావు, వాసిరెడ్డి బెనర్జీ భక్తులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెరకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థికసాయం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం బెరకా మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో వివిధ కళాశాలలు, పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న 54 మంది విద్యార్థులకు, వైద్యం కొరకు ఇద్దరికి, స్వయం ఉపాధి కొరకు ఇద్దరికి ఆర్థిక,, వస్తురూపేణ సహాయం చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదగా, రావి వేంకటేశ్వర రావు, అధికారుల చేతుల మీదగా సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బెరాకా మినిస్ట్రీస్ కిరణ్ పాల్ చేస్తున్న సేవలు అవసరమని, ప్రభుత్వంతో కలసి మరింత సహకారాన్ని లబ్దిదారులకు అందించడం వారికి మరింత అండగా ఉంటుందన్నారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు మన మచిలీపట్నం అభివృద్ధి కొరకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెరాకా మినిస్ట్రీస్, అధినేత బి.ఎస్.కిరణ్ పాల్, గొర్రెపాటి గోపీచంద్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ తిరుమాని వెంకటేశ్వర రావు, ఎగ్జిక్యూటూ మెంబెర్స్ ఎస్.ఎన్.వి.ఎస్.వి. ప్రసాద్, కాగిత రమాదేవి, నడకుదిటి వెంకటేశ్వర రావు, మాజీ కార్పొరేటర్ లోగిశెట్టి స్వామి, శివ, టౌన్ హాల్ చైర్మన్, ఖాజా,విజయ్ మెడికల్ అధినేత అక్కినేని విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా మునీంద్ర స్వామి వారి జయంతి వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో వైకానాశ మునీంద్ర జయంతి వేడుకలు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో వైకానాశ మునీంద్ర వర్షవర్ధనోత్సవం (జయంతి) వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం శ్రావణ పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని మునీంద్ర వారి జయంతి సందర్భంగా ఆలయ అర్చక స్వాములు దివి రఘు అప్పలాచార్యులు పంచామృతాలతో విశేష అభిషేకాలు విశేష పూజలు, అలంకారాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని గ్రామోత్సవం నిర్వహించగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైకానాసులు విష్ణు సహస్ర నామ సోత్ర రత్నావళి, విష్ణు సహస్ర నామ సోత్ర పారాయణాలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం ఇటీవల పదవి విరమణ చేసిన దివి రఘునాథాచార్యుల వారిని వైకానాశ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు. సభ్యులు డి.వైకె సత్యప్రసాద్, వైకానాచార్యులు వేణుగోపాలచార్యులు, అనంతరామాచార్యులు, వాసుదేవకృష్ణ, ధనవంతరిఆచార్యులు, పార్థశారతి ఆచార్యులు పాల్గోని అన్నసంతర్పణ నిర్వహించారు.

# అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి



## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీల పట్ల అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు దాటకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం కార్యక్రమం ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి మచిలీపట్నం ఆర్డిఓ ఎం వాణిలతో కలిసి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని సూచించారు. మీకోసం కార్యక్రమానికి మొత్తం మీద 80 అర్జీలు జిల్లా యంత్రాంగానికి అందాయి. తొలుత జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కార్యాలయం నుండి పంపిన 46 అర్జీలు ఇంకా పరిష్కారం కాక పెండింగ్లో ఉన్నాయని వాటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలన్నారు. కొంతమంది అర్జీలను సీఎం కార్యాలయానికి నేరుగా పంపుతున్నారని, అవి అక్కడి నుండి జిల్లాకు వస్తున్నాయని, ఆ అర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. మీకోసం అర్జీల పరిష్కారం సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. మీకోసం అర్జీల పరిష్కారంపై ప్రతిరోజు వారు సమీక్షిస్తున్నారన్నారు. ఇకపై జిల్లా అధికారులు దీనిని చాలా తీవ్రమైన విషయంగా పరిగణిస్తూ ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు నేరుగా సరైన సమాధానం పంపాలని ఏదైనా వారు కోరిన పనులు చేయలేకపోతే అవి ఎందుకు చేయలేదో కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ వివరించాలన్నారు. తొందరపడి ఏదో సమాధానం ఇచ్చేసి అర్జీని ముగించరాదని స్పష్టం చేశారు. జిల్లాలో 16 అర్జీలు గడువు మీరి ఉన్నాయని వాటిని సంబంధిత శాఖలు వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటల్లో పరిష్కరించాల్సిన 6 సమస్యలు ఉన్నాయని వాటిని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో 28 కోర్టు కేసులకు సంబంధించి వివరాలు కోరడం జరిగిందని, అందులో 10 కేసులకు సంబంధించి నివేదికలు అందాయని, మిగిలిన కేసులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తాజా సమాచారం వెంటనే పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగేశ్వర్ నాయక్, జెడ్పిసిఈఓ ఆనంద్ కుమార్, సర్వే భూ రికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, ఏపీఎంఐపి పీడీ విజయలక్ష్మి, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, డీఎస్ఓ పార్వతి మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు

**పెడన, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసియున్న శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానములో ఎంతో విశిష్టమైన శ్రావణ మాస పౌర్ణమి సందర్భంగా ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ శ్యామలాంబ రామలింగేశ్వర స్వామివార్లకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కర్ణ మోహన్ రావు,బూసం నాగరాజు, పులి రవి,యక్కల బసవ, కురమ శివానంద్, గుల్లంకి మాధవ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దాతలు ముందుకు రావడం అభినందనీయం

### గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు.



**గన్నవరం, ఆగస్టు 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం భోజన శాల నిర్మాణంకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు... గన్నవరం నియోజకవర్గం బుద్ధవరం గ్రామం దావాజి గూడెంలో ముక్కామల జగదీశ్వరావు జిల్లా పరిషత్ హైస్కూలులో దాత మాగంటి మురళీ దంపతుల సహకారంతో రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన భోజన వసతి శాలను సోమవారం గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్ల గడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఆయన స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ అందరికీ నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. మనుషుల కన్నా డబ్బును ఎక్కువగా ప్రేమిస్తున్న నేటి సమాజంలో విద్యార్థుల భోజనశాల నిర్మాణానికి రూ.29 లక్షలు ఇచ్చి దాత మాగంటి మురళి తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారని చెప్పారు. ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సేవా చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. విదేశాల్లో నేడు అనేక మంది ఆంధ్రులు స్థిరపడ్డారని అలాంటి వారు తాము పుట్టిన నేల కోసం ఎంతో కొంత సహాయం చేస్తే రాష్ట్ర దిశా దశ మారుతుందని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో బుద్ధవరం గ్రామ సర్పంచ్ బడుగు బాలమ్మ, డిఎస్పి మురళి, టిడిపి నాయకులు కారంపూడి సాంబశివరావు, గొంది నరేంద్ర, దొరబాబు, శివ కోటేశ్వరరావు, గూడవల్లి భవాని ప్రసాద్, శ్రీనివాస్, కొసరాజు రాము, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యమ్మ అమ్మవారి ఆలయంలో పుష్పయాగం



**నందిగామ, ఆగస్టు 19, మేజర్ న్యూస్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి స్వయంభు శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 23వ తేదీ శుక్రవారం శ్రీ సత్య మ్మ అమ్మవారికి వేదొక్తంగా పుష్పయాగం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణమాసం పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో మహా గణపతి మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి చండీ సహిత రుద్ర యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈవో సీతారామయ్య తెలిపారు. అమ్మవారి పుష్పయాగ కార్యక్రమములో భక్తులు చామంతులు గులాబీలు మల్లెలు విర జాతులు పూలదండలు పూలను అందజేసే భక్తులు 23వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు ఆలయం వద్ద ఈవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.దేశ శ్రేయస్సు శ్రేయస్సును కాంక్షిస్తూ జరిగే ఈ మహా పుష్పయాగంలో భక్తులు పాల్గొనాలని ఈవో సీతారామయ్య విజ్ఞప్తి చేశారు.

## 5, 6 వ వార్డుల్లో శానిటేషన్ పనులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ ఆధ్వర్యంలో 5, 6వ వార్డులలో శానిటేషన్ పనులు నిర్వహించారు. సోమవారం ఈఓపిఆర్డి కమ్మిలి సుందరి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు సున్నం, బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు ఎబెట్ మందు పిచికారి చేశారు. సర్పంచ్ జి.ఉమా పంచాయితీ శానిటేషన్ పనులను పర్యవేక్షించారు.

# దోమల నియంత్రణకు తరచుగా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దోమల వల్ల కలిగే వ్యాధులను నియంత్రించేందుకు, దోమల నియంత్రణ ఎంతో ముఖ్యమైనదని, నగర పాలక సంస్థ కమిషనర్ తన పర్యటనలో కనకదుర్గ నగర్, బుడమేరు కాలువలో ఉన్న నీటి పైన ఎంఎల్ ఆయిల్ తో డ్రోన్ ద్వారా స్ప్రే చేయమని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలో ఎన్టీఆర్ సర్కిల్, కనకదుర్గ నగర్, గుణదల వద్ద గల మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్లను, సర్కిల్ 2 పరిధిలో గల బుడమేరు కాలువను, సర్కిల్ 1 పరిధిలోగల గొల్లపాలెం గట్టు ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా సర్కిల్ 3 పరిధిలో ఉన్న ఎన్టీఆర్ సర్కిల్, కనకదుర్గ నగర్ పర్యటించి పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఐలా కార్పొరేషన్ సమన్వయంతో విజయవాడ నగరపాలక సంస్థ హద్దుల్లో కూడా పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని అధికారులను ఆదేశించారు. కనకదుర్గ నగర్ లో డ్రైనలలో సిల్ట్ లను తరచుగా తీస్తూ, దోమల నివారణకు డ్రోన్ ద్వారా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి బుడమేరు కాలువ వద్ద డ్రోన్ ద్వారా జరుగుతున్న యం. ఎల్ ఆయిల్ స్ప్రే విధానాన్ని పరిశీలించారు. ప్రజలకు దోమల వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తరచుగా ఎమెల్ ఆయిల్ స్ప్రే చేస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి గొల్లపాలెం గట్టు వద్ద జరుగుతున్న ప్రతి ఇంటికి కుళాయి నీటి సర్వే ను పరిశీలించారు. సర్వేలో సెక్రటరీలు చేస్తున్న సర్వే విధానం సరిగ్గా చేస్తున్నారా లేదా అని దగ్గరుండి పరిశీలించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి. రత్నావళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ ఇంజనీర్లు, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999